నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023 | SIDDIPET | పేజీలు : 12 PAGES

- బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ జోకర్, బ్రోకర్
- ఉప ఎన్నికప్పుడు అనేక హామీలిచ్చిండు..
- ఇప్పుడు మోసం చేసేందుకు మళ్లీ వస్తున్నడు..
- దుబ్బాక తలరాత మార్చే ఎన్నిక ఇది..
- కాంగ్రెస్‌కు కర్ణాటక నుంచి.. బీజేపీకి ఢిల్లీ నుంచి పైసలొస్తున్నయి
- దౌల్తాబాద్ యువగర్జన సభలో మంత్రి కేటీఆర్
- కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి





దౌల్తాబాద్ బీఆర్ఎస్ యువగర్జన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

## దుబ్బాకలో // ప్రభాకరన్నపై కత్తితో దాడి.. మనం ఓటేసి అండగా నిలుద్దాం.. //

# గులాబీజెండా ఎగరాలి



**ఈ ఎన్నికలు దుబ్బాకకు** ఎంతో కీలకమైనవని, ఈసారి ఇక్కడ తప్పకుండా గులాబీజెండా ఎగరాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. దౌల్తాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ యువగర్జన సభలో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఉప ఎన్నిక సమయంలో మాయమాటలతో ప్రజలను మోసగించిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును దుబ్బాక ప్రజలు డిపాజిట్ రాకుండా ఇంటికి పంపించాలన్నారు. ఎన్నికల్లో పొరపాటు చేస్తే చీకటి రోజులు తప్పవని హెచ్చరించారు. తెలంగాణపై దండయాత్రకు ఢిల్లీ గద్దలు తరలివస్తున్నాయని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రాణాపాయం నుంచి బయటపడ్డ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

*- దుబ్బాక/రాయపోల్, నవంబర్ 21*



కోహెడలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, అభ్యర్థి సతీశ్‌కుమార్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతం

- మూడు గంటల విద్యుత్‌తో వ్యవసాయం సాధ్యమేనా?
- బీడీ కార్మికులకు పింఛన్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- సతీశ్‌కుమార్‌ను గెలిపించే బాధ్యత మీదే..
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట రోడ్‌షోల్లో పాల్గొన్న మంత్రి
- హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ నినాదాలు
- పెద్దఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

3,12



**‘కాంగ్రెస్‌కు అధికారమిచ్చిన** కర్ణాటక ప్రజల్లాగా తెలంగాణ జనం ఆగంకావొద్దు’.. అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండల కేంద్రాల్లో మంగళవారం హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఏమో కానీ ఆరునెలలకు ఒక ముఖ్యమంత్రి మారుతారని ఎద్దేవా చేశారు. మూడు గంటల విద్యుత్‌తో మూడు ఎకరాలు పారుతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీడీ కార్మికులకు పింఛన్లు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుబంధు దుబారా అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నాడని, అలాంటి వారి మాటలు నమ్మి ఓట్లు వేస్తే మోసపోవడం ఖాయమని, ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి కారు గుర్తుకు వేయాలని కోరారు.

*– హుస్నాబాద్/కోహెడ/అక్కన్నపేట, నవంబర్ 21*



హుస్నాబాద్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, అభ్యర్థి సతీశ్‌కుమార్